సంచలన దినపత్రిక
# హంస కలం వార్త
PRGI :T/TG/2026/0126/4786/1242




తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :30 ,చీఫ్ ఎడిటర్ : వల్లి మధుసూదన్ చారి,వెల రూ. 4/-. శనివారం 14-02-2026

## వచ్చేది వేసవి కాలం... నిప్పుతో జాగ్రత్త



- వేసవి దృష్ట్యా అగ్ని ప్రమాదాలపై హైడ్రా అవగాహన కార్యక్రమాలు
- కేవలం 30 సెకన్లలో మంటలు వ్యాపించే ప్రమాదం ఉందని రంగనాథ్ వెల్లడి
- నిబంధనలు పాటించకపోవడమే ప్రమాదాలకు ప్రధాన కారణం అని స్పష్టీకరణ
- రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని అగ్ని ప్రమాదాల పట్ల నగర ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు.

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని అగ్ని ప్రమాదాల పట్ల నగర ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ మిగతా 2లో

## కేసీఆర్ ను జైల్లో వేసేందుకు
# రూల్స్ ప్రకారమే వెళ్తాం

"తెలంగాణకు నేనే రాజు.. నేనే మంత్రి.. నాకు ఎవరూ పోటీ కాదు" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు

ఢిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు.

2029లో జమిలి ఎన్నికలు రాబోతున్నాయని.. పదిన్నరేళ్ల పాటు నేనే సీఎంగా ఉంటానని రేవంత్ అన్నారు.

తానూ ఎవరిని వ్యక్తిగతంగా విమర్శించనని.. తనను అన్నవాళ్లనే తాను అంటున్నానన్నారు.

అన్ని కేసుల్లో దర్యాప్తు ఆధారంగానే ముందుకెళ్తామని.. కేసీఆర్, హరీష్‌రావు కోరినట్లు ప్రభుత్వం నడవదన్నారు.

"మున్సిపల్ ఎన్నికల్లో నేను డిస్టింక్షన్‌లో పాస్ అవుతా. జూబ్లీహిల్స్‌లో ఎన్టీఆర్ విగ్రహం నేనే ఆవిష్కరిస్తా. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి.

కేసీఆర్ సెల్ఫ్ హౌస్ అరెస్ట్ లో ఉన్నారు. సింగరేణిపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చ పెడతా. సైట్ విజిట్ నిబంధన కేంద్ర ప్రభుత్వం తెచ్చింది

మా ప్రభుత్వం వచ్చినట్టుకే సింగరేణి అప్పుల్లో ఉంది. మా ప్రభుత్వం ఎవరి ఫోన్లు టాపింగ్ చేయడం లేదు.

జనాభా గణన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన, నియోజకవర్గాల పెంపు మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయి'

అని రేవంత్ పేర్కొన్నారు.



"తెలంగాణకు నేనే రాజు.. నేనే మంత్రి.. నాకు ఎవరూ పోటీ కాదు" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఢిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. 2029లో జమిలి ఎన్నికలు రాబోతున్నాయని.. పదిన్నరేళ్ల పాటు నేనే సీఎంగా ఉంటానని రేవంత్ అన్నారు. తానూ ఎవరిని వ్యక్తిగతంగా విమర్శించనని.. తనను అన్నవాళ్లనే

### హేతుబద్ధత లేకుండా జీహెచ్ఎంసీ విభజన..
## తప్పులను సరిదిద్దుకోవాలి



- గ్రేటర్ హైదరాబాద్ పరిధిని మూడు కార్పొరేషన్లుగా విభజించిన తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.
- హేతుబద్ధత లేకుండా, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆమె ఖండించారు.
- జీహెచ్ఎంసీ విభజనతో నెలకొన్న గందరగోళంపై సబిత గురువారం సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిని మూడు కార్పొరేషన్లుగా విభజించిన తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2లో


## ఇమ్రాన్‌ఖాన్ 85 శాతం కంటి చూపు కోల్పోయారు..!



ప్రస్తుతం ఆడియాలో జైల్లో ఉన్న పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆరోగ్య పరిస్థితి ఆందోళన కల్గిస్తున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి.

ప్రస్తుతం ఆడియాలో జైల్లో ఉన్న పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆరోగ్య పరిస్థితి ఆందోళన కల్గిస్తున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. ఇప్పటికే ఎన్నో అనారోగ్య సమస్యలతో సతమవుతువుతున్న

## భారత్‌తో ఒప్పందం చరిత్రాత్మకం: ట్రంప్



తాము భారతదేశంతో కుదుర్చుకున్న నూతన వాణిజ్య ఒప్పందం చరిత్రాత్మకమైనదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు.

వాషింగ్టన్: తాము భారతదేశంతో

## భవిష్యత్ నేత కిమ్ జు యే



త్వరలో అధికారికంగా ప్రకటించనున్న కిమ్ జొంగ్ ఉన్

ఇప్పటికే వేదికను సిద్ధం చేసిన ఉత్తర కొరియా నేత

దక్షిణ కొరియా నిఘా వర్గాల తాజా అంచనా

సియోల్: ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జొంగ్ ఉన్(42) తమ కుటుంబ పాలనను మిగతా 2లో

## హాస్టల్ విద్యార్థుల సదుపాయాల్లో రాజీపడం




- షెడ్యూల్డ్ కులాల, గిరిజన వసతి గృహాలలో హాస్టల్ విద్యార్థుల విద్య, వైద్యం, మౌలిక సదుపాయలలో రాజీ పడబోమని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.
- తెలంగాణ సెక్రటేరియట్ లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మరియు గిరిజన సంక్షేమ తదితర శాఖల ఉన్నతాధికారులతో బడ్జెట్ ప్రతిపాదనలపై ముందస్తు బడ్జెట్ చర్చలపై వివరణాత్మక అంశాలపై మంత్రి అడ్లూరి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

షెడ్యూల్డ్ కులాల, గిరిజన వసతి గృహాలలో హాస్టల్ విద్యార్థుల విద్య, వైద్యం, మౌలిక సదుపాయలలో మిగతా 2లో

## ఎమ్మెల్యేలు పోయినా..
# పార్టీ వెన్నెముక కార్యకర్తలే

తెలంగాణ ప్రజలకు అన్నీ అర్థమవుతున్నాయని, అన్నీ గమనిస్తున్నారని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.

తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష అని అన్నారు.

శేరిలింగపల్లి నియోజకవర్గం నుంచి విజయ్‌కుమార్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడాన్ని కేటీఆర్ స్వాగతించారు.

దీనిలో భాగంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పార్టీ మారినా, కార్యకర్తలు మాత్రం బీఆర్ఎస్‌లోనే ఉన్నారన్నారు.

ఎమ్మెల్యే లేనప్పటికీ హైదరాబాద్ మొత్తంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనే బిఆర్ఎస్ బలంగా ఉందన్నారు కేటీఆర్.'

'ఈ రాష్ట్రానికి కాంగ్రెస్, బిజెపి చేసింది ఏం లేదు. వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి అని పెద్దలు చెప్తారు.

అందుకే ఈ రాష్ట్రానికి శ్రీ రామ రక్ష బిఆర్ఎస్ మాత్రమే. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఒకే ఒక విషయం చెప్పాను.



తెలంగాణ ప్రజలకు అన్నీ అర్థమవుతున్నాయని, అన్నీ గమనిస్తున్నారని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. మిగతా 2లో

## చలో టు క్యాంప్!




- మా పార్టీ అభ్యర్థులకు అధికార పార్టీ ప్రలోభాలు: బండి సంజయ్
- మహారాష్ట్ర, అయోధ్య, ఛత్తీసగఢ్‌లో ప్రత్యేక శిబిరాలు
- వార్డు, కార్పొరేటర్ అభ్యర్థులు, తమ ప్రత్యర్థుల వలకు చిక్కకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంది.

హైదరాబాద్ : కొన్ని గంటల్లో మునిసిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో కమలం పార్టీ నాయకత్వం, క్యాంప్ రాజకీయాలకు తెరతీసింది. ప్రత్యర్థుల ప్రలోభాలకు మిగతా 2లో

## సేవా తీర్థ్ ప్రారంభించిన
# ప్రధాని నరేంద్ర మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ సేవా తీర్థ్ ప్రారంభించారు. గణపతి పూజతో పీఎంవో కార్యాలయం ప్రారంభమైంది.

మహిళా, యువత, రైతులకు సంబంధించిన ఫైళ్లపై ప్రధాని మోదీ సంతకాలు చేశారు.



ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ సేవా తీర్థ్ ప్రారంభించారు. గణపతి పూజతో పీఎంవో కార్యాలయం ప్రారంభమైంది. మహిళా, యువత, రైతులకు మిగతా 2లో

## డబ్బులు తీసుకోండి.. 'విజిల్'కు అండగా నిలవండి



మాకు దోపిడీల్లోనూ అనుభవం లేదు.. రాజకీయ అనుభవం లేదు

ఎన్నికల షెడ్యూల్ రాకముందే తమిళనాడు రాజకీయాలు రసవత్తరంగా మారాయి.

ఎన్నికల షెడ్యూల్ రాకముందే తమిళనాడు రాజకీయాలు రసవత్తరంగా మారాయి. టీవీకే పార్టీ కి రాజకీయాల్లో అనుభవం లేదంటూ ప్రత్యర్థుల నుంచి వస్తున్న విమర్శలపై నటుడు, ఆ పార్టీ అధినేత విజయ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. తమకు దోపిడీల్లోనూ మిగతా 2లో

## బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా
# చేదు జ్ఞాపకాలే మిగిలాయి

తెలంగాణ వచ్చినా ఉద్యమకారుల కుటుంబాలకు అన్యాయం జరిగిందన్న కవిత

బడ్జెట్ లో ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్

త్వరలోనే కొత్త రాజకీయా పార్టీ పెడతామని వెల్లడి

కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ఉద్యమం సాగినప్పుడు ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరుగుతుందని భావించామని... కానీ రాష్ట్రం వచ్చాక తీరని అన్యాయం జరిగిందని కేసీఆర్ కుమార్తె, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు.



కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ఉద్యమం సాగినప్పుడు ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరుగుతుందని భావించామని... మిగతా 2లో

## భీంగల్ మున్సిపాలిటీ లో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు వీరే

భీంగల్ మండల **ఫిబ్రవరి 13 (హంస కలంన్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మున్సిపల్ ఎన్నికల్లో శుక్రవారం జరిగిన కౌంటింగ్ లో కాంగ్రెస్ అభ్యర్థులుగా ఒక అభ్యర్థి ఆరేపల్లి శ్రీజ, రెండవ వార్డ్ అభ్యర్థి పరస కుశలత, మూడో వార్డు అభ్యర్థి తోట సందీప్, ఆరో వార్డు అభ్యర్థి నాగమణి సతీష్, ఏడవ వార్డ్ అభ్యర్థి అంజుమ్ అలీ, ఎనిమిదవ వార్డు అభ్యర్థి మామిడి సందీప్, 10వ వార్డ్ అభ్యర్థి సంటి లత, 11వ వార్డ్ అభ్యర్థి సంగ్య నాయక్ లు భీమ్గల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కౌన్సిలర్ లుగా విజయం సాధించిన అభ్యర్థులు వీరే.

## మిట్టపల్లిలో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన



జైపూర్, **ఫిబ్రవరి 13 (హంస కలంన్యూస్):** జైపూర్ మండలంలోని మిట్టపల్లి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం పనులకు సర్పంచ్ కామెర మనోహర్ శంకుస్థాపన చేసి ప్రారంభించారు.ఎమ్మెల్యే నిధుల నుండి అభివృద్ధి కొరకు మిట్టపల్లి గ్రామపంచాయతీ కి 12 లక్షల రూపాయలు విడుదల చేసిన శుభ సందర్భంగా మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మిట్టపల్లి మొదటి వార్డ్ లో 3,లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు పాలక వర్గ వార్డ్ సభ్యులు సాకారంతో అలాగే స్థానిక కాలనీ వాసుల ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.గత దశాబ్ద కాలం నుండి కాలనీ లో సరైన రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి.ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం నేడు సిసి రోడ్ నిర్మాణం చేపట్టడం చాలా సంతోషం అని కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.సర్పంచ్ మాట్లాడుతూ మిట్టపల్లి గ్రామపంచాయతీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి ఇంటర్నల్ డ్రైనేజ్,సిసి రోడ్ నిర్మాణం ప్రతి కాలనీలలో నిర్మాణం చేపడతామని,అలాగే వీధులలో లైటింగ్ ఏర్పాటు,త్రాగునీటి సమస్యల పరిష్కారం,మొదలగు సౌకర్యాలు ఏర్పాటు చేసి అభివృద్ధి పథకంలో మిట్టపల్లి గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చి దిద్దుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంగ్లభాషా దినోత్సవం




జైపూర్ **ఫిబ్రవరి 13 (హంస కలంన్యూస్):** జైపూర్ మండలంలోని ఇందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వతంత్ర సమరయోధురాలు సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజున ఆంగ్ల భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ముందుగా సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాలతో అలంకరించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి బి.శ్రీనివాస్ మాట్లాడుతూ..గ్లోబల్ భాషగా గుర్తింపు పొందిన ఆంగ్లభాషలో ప్రతి ఒక్కరు పట్టు సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.మహనీయుల జీవిత చరిత్రలను అధ్యయనం చేయడం ద్వారా స్ఫూర్తి పొందాలన్నారు.సరోజినీ నాయుడు తమ రచనల ద్వారా ఎంతో మంది ప్రజలను చైతన్యవంతం చేశారని కొనియాడారు.విద్యార్థి దశ నుంచే ఉన్నత ఆశయాలను లక్ష్యాలుగా పెట్టుకోవాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్,స్పెల్ బి,పోస్టర్ రైటింగ్,స్టోరీ టెల్లింగ్ తదితరు అంశాల మీద పోటీల నిర్వహించారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు ఏం.విజయలక్ష్మి,డి.సహదేవ్ లతో పాటుగా కె.రమాదేవి, కె.రమేష్ బాబు,జి.చక్రధర్, పి.మంజుల, జి.సంధ్యారాణి,ఎన్.పద్మ,జి రవీందర్,కె.కనకయ్య,అరుణ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాల అలంకరణతో నివాళు లర్పించారు. విద్యార్థుల సంస్కృత కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## సీఎం కప్ తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన నారాయణ స్కూల్ విద్యార్థిని




మంచిర్యాల, **ఫిబ్రవరి 13 (హంస కలంన్యూస్):** మంచిర్యాల పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న హ్రీధ్య రాష్ట్రస్థాయి సీఎం కప్ తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు శుక్రవారం పాఠశాల ప్రిన్సిపల్ స్రవంతి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మైదానంలో నిర్వహించినటువంటి సీఎం కప్ జిల్లాస్థాయి తైక్వాండో పోటీల్లో మా పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న హ్రీధ్య సబ్ జూనియర్ -33 కేజీ బాలికల విభాగంలో పాల్గొని బంగారు పతకం సాధించగా ఫిబ్రవరి 18,19 వ తేదీలలో హైదరాబాదులో గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహిస్తున్నటువంటి రాష్ట్రస్థాయి సీఎం కప్ తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ వెంకటస్వామి.ఏజీఎం ఎనాలోసిస్ట్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ తరపున అలంపూర్ మున్సిపాలిటీలో గెలిచిన అభ్యర్థులను, సన్మానించిన.

---ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి గారు

--ఆలంపూర్ శాసనసభ్యుడు విజయుడు గారు.





**ఫిబ్రవరి 13 (హంస కలంన్యూస్):** బిజోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గంలో, ఐజ మున్సిపాలిటీ అభ్యర్థులను, మరియు అలంపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో, బీఆర్ఎస్ పార్టీ తరపున మెజార్టీతో గెలిచిన కౌన్సిలర్ అభ్యర్థులును, ఎమ్మెల్సీ శ్రీ చల్లా వెంకట్రామిరెడ్డి గారిని, ఎమ్మెల్యే శ్రీ విజయుడు గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్సీ గారు, ఎమ్మెల్యే గారు గెలిచిన అభ్యర్థులను శాలువతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల తీర్పును గౌరవించి ఓడిన ప్రజల పక్షాన నిలబడి హామీల అమలు కోసం నిరంతరం ఉద్యమిస్తాం...



భీంగల్ మండల **ఫిబ్రవరి 13 (హంస కలంన్యూస్):** మున్సిపల్ ఎన్నికల్లో బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్ మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఓటమి అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకై నిరంతరం ప్రజల పక్షాన నిలబడి ఉద్యమిస్తామని మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. శుక్రవారం రోజున మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ జరిగిన సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు 8 మంది విజయం సాధించి మున్సిపల్ లో కాంగ్రెస్ విజయం సాధించడం, భీంగల్ మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులు నలుగురు విజయం సాధించడం పట్ల, ప్రజల తీర్పును గౌరవిస్తూ తమ పార్టీ ఓటమి పాలైనప్పటికీ భీంగల్ పట్టణ అభివృద్ధికి, ఎప్పటికప్పుడు ప్రజలతో కలిసి పనిచేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. భీంగల్ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన టిఆర్ఎస్ కౌన్సిలర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకొని పారదర్శకంగా సేవ చేయాలని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## సంగారెడ్డి జిల్లా కోహీర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో మొత్తం 16వార్డ్ లకు గాను

**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 13 - ఫిబ్రవరి - 26:** కాంగ్రెస్ పార్టీ 8వార్డు లలో, బి ఆర్ ఏస్ పార్టీ 5వార్డులలో, ఎం ఐ ఎం, బీజేపీ, ఇండిపెండెంట్ లు ఒక్కొక్కరు గెలుపొందారు

గెలుపొందిన అభ్యర్థుల వివరాలు.

1. అనసూయ కాంగ్రెస్
2. సంపత్ కుమార్ బి ఆర్ ఏస్
3. జాజుల శ్రీకాంత్ కాంగ్రెస్.
4. ఎం అశోక్ కాంగ్రెస్
5. రాజేశ్వరి కాంగ్రెస్
6. మొహమ్మద్ అహ్మద్ కాంగ్రెస్
7. అబ్దుల్ హన్నాన్ కాంగ్రెస్
8. మొహమ్మద్ రఫీ ఎం ఐ ఎం
9. ముద్దడి సుగుణ బీజేపీ
10. యాసీన్ బేగం కాంగ్రెస్
11. కలిమ్ బి ఆర్ ఏస్
12. శిరీష రాణి కాంగ్రెస్
13. ఎం డి చాంద్ బి ఆర్ ఏస్
14. సాబెరా బేగం ఇండిపెండెంట్
15 సనా సిద్ధికి బి ఆర్ ఏస్
16. ముస్కాన్ బి ఆర్ ఏస్.

## సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీ 37 వార్డులఎన్నికల ఫలితాలు.

భారత రాష్ట్ర సమితి: 15

కాంగ్రెస్ : 14

బిజెపి : 03

ఎం ఐ ఎం :02

స్వతంత్ర :03

**వార్డుల వారిగా వివరాలు..**

1. కాంగ్రెస్....అరుణ్ కుమార్
2. కాంగ్రెస్....ఖదీర్
3. కాంగ్రెస్....గంకట్ శ్రీదర్ రెడ్డి
4. బిఆర్ఎస్......స్వప్న
5. బిఆర్ఎస్....ప్రేమలత
6. కాంగ్రెస్.......జానబాయీ
7. కాంగ్రెస్.......చౌహన్ వకిల్
8. ఎం ఐ ఎం....సొనమ్మ. సూర్యాపేట
9. బిఆర్ ఎస్....బిల్లిపురం పాండు
10. కాంగ్రెస్.....నిజామోద్దీన్
11. బిఆర్ ఎస్.....గౌస్ గౌరీ
12. బిఆర్ ఎస్....తంజీమ్
13. కాంగ్రెస్...సయ్యద్ అథిక్ రహ్మాన్
14. ఎం.ఐ. ఎం...మొహ్మద్ రఫిక్
15. కాంగ్రెస్....యూనుస్
16. ఇండిపెండెంట్...కొత్తకాపు శిరీష
17. కాంగ్రెస్....జహంగీర్
18. కాంగ్రెస్.....గున్నెల్లీ కవిత
19. బిఆర్ ఎస్....ఎర్రోల దీపక్
20. బిఆర్ ఎస్....చీ. విజయ
21. ఇండిపెండెంట్..జహన్న త్ బేగం
22. కాంగ్రెస్....మొహ్మద్ జమిల్
23. బీజేపీ....భావన గౌడ్
24. బిఆర్ ఎస్.....ప్రవీణ్ జహాన్
25. బిఆర్ ఎస్.....వీణ.. జకీర్
26. కాంగ్రెస్....మహేష్ కుమార్
27. బిఆర్ ఎస్.....కాట స్రవంతి
28. బీజేపీ.....బొగ్గుల.సంతో ష్
29. కాంగ్రెస్.....నస్రీన్ బేగం
30. బిఆర్ ఎస్....అన్న పూర్ణ శేరి
31. బిఆర్ ఎస్....జాహెద్ అలీ
32. బిఆర్ ఎస్....వీ.సుజీత
33. కాంగ్రెస్....తా శ్రీహెరా బేగం
34. ఇండిపెండెంట్.....నయ్యర్ బేగం
35. బిఆర్ ఎస్.....పర్వీన్ బేగం
36. బీజేపీ...అప్పం శ్రవణ్
37. బిఆర్ ఎస్... పెద్ద బాయి మహిపాల్

## ఫిబ్రవరి 24 నుండి మార్చి 4 వరకు పుంగనూరు శ్రీ కల్యాణ వెంకటరమణ స్వామివారి బ్రహ్మోత్సవాలు







తిరుపతి,**ఫిబ్రవరి 13 (హంస కలంన్యూస్):** అన్నమయ్య జిల్లా పుంగనూరులోని శ్రీ కల్యాణ వెంకటరమణ స్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 24 నుండి మార్చి 04వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఫిబ్రవరి 23వ తేదీ సాయంత్రం 7 గం.ల నుండి 8.30 గం.ల మధ్య అంకురార్పణ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఆలయ పరిసరాలలో చలువపందిళ్లు, రంగోలీలు, క్యూలైన్లు, బారికేడ్లు, ఆలయం, మాడ వీధుల్లో శోభాయమానంగా విద్యుత్, పుష్పాలంకరణలు చేపట్టారు. బ్రహ్మోత్సవాలలో ప్రతి రోజు ఉదయం 8 నుండి 11 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు.

బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :24.02.2026

ఉదయం -- ధ్వజారోహణం (ఉదయం 9.50 గం.ల నుండి 10.45 గం.ల వరకు మేష లగ్నంలో)

రాత్రి -- పెద్దశేషవాహనం 25.02.2026

ఉదయం -- చిన్నశేషవాహనం

రాత్రి -- హంస వాహనం 26.02.2026

ఉదయం -- సింహ వాహనం

రాత్రి -- ముత్యపుపందిరి వాహనం 27.02.2026

ఉదయం -- కల్పవృక్ష వాహనం

రాత్రి -- హనుమంత వాహనం 28.02.2026

ఉదయం -- మోహినీ ఉత్సవం

రాత్రి -- గరుడ వాహనం 01.03.2026

ఉదయం -- సూర్యప్రభ వాహనం

రాత్రి -- చంద్రప్రభవాహనం 02.03.2026

ఉదయం -- కల్యాణోత్సవం (ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు)

రాత్రి -- గజ వాహనం 03.03.2026

చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 09.00 గం.ల నుండి రాత్రి 07.00 గం.ల వరకు ఆలయం మూత,

రాత్రి 8.30 గం.ల నుండి అశ్వ వాహనం 04.03.2026



ఉదయం -- రథోత్సవం (ఉదయం 9 గం.లకు )

మధ్యాహ్నం -- 12.45 గం.ల నుండి 02.00 గం.ల వరకు మిధున లగ్నంలో చక్రస్నానం

రాత్రి -- ధ్వజావరోహణం.

05.03.2026 ఉదయం 10 గంటలకు తిరుప్పావడ సేవ, రాత్రి 7.30 గంటలకు శయనోత్సవం జరుగనుంది. టీటీడీ ముఖ్య ప్రజాసంబంధాల అధికారిచే విడుదల చేయబడినది.

## శ్రీ కపిలేశ్వరాలయంలో ఫిబ్రవరి 15న మహాశివరాత్రి

తిరుపతి, **ఫిబ్రవరి 13 (హంస కలంన్యూస్):** తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 15వ తేదీ ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా క్యూలైన్లు, చలువపందిళ్లు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున 2.30 గంటల నుండి 4.30 గంటల వరకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు రథోత్సవం(భోగితేరు), ఉదయం 11 నుండి 12 గంటల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 6 నుండి రాత్రి 10 గంటల వరకు విశేషమైన నంది వాహనసేవ జరుగనున్నాయి. ఉదయం 6 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, సాయంత్రం 4.30 నుండి రాత్రి 12 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. ఫిబ్రవరి 16వ తేదీ సోమవారం తెల్లవారుజామున 12 నుండి ఉదయం 4 గంటల వరకు లింగోద్భవకాల అభిషేకం నిర్వహిస్తారు.

### ఫిబ్రవరి 16న శివపార్వతుల కల్యాణం

శ్రీ కామాక్షి సమేత కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి మరుసటి రోజైన సోమవారం శివపార్వతుల కల్యాణమహోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుంది. సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు ఆర్జితసేవగా ఈ కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తారు. గృహస్తులు(ఇద్దరు) అప్పటికప్పుడు రూ.500/- చెల్లించి టికెట్ కొనుగోలు చేసి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు లడ్డూ ప్రసాదం బహుమానంగా అందజేస్తారు. టీటీడీ ముఖ్య ప్రజాసంబంధాల అధికారిచే విడుదల చేయబడినది.

## కోనసముందర్ విద్యార్థుల వ్యవసాయ క్షేత్ర పర్యటన




**ఫిబ్రవరి 13 (హంస కలంన్యూస్):** ఒకేషనల్ ఎడ్యుకేషనల్ ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమంలో భాగంగా పీ.ఎం శ్రీగ్గానూ కోన సముందర్ పాఠశాల విద్యార్థులు వ్యవసాయ విద్యలో భాగంగా రుద్రూర్ మండల కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రం ఒ చెరుకు మరియు వరి పరిశోధన కేంద్ర స్థానాలను క్షేత్ర పర్యటన భాగంగా సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్రి మధుపాల్ , వ్యవసాయ ఉపాధ్యాయులు సునుగురు హరీష్, ఉపాధ్యాయుల బృందం , పాల్గొనడం జరిగింది.

## జగద్గిరిగుట్ట ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటా



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 13 :** ఫిబ్రవరి -26 మీ ఆశీస్సులతోనే హ్యాట్రిక్ (యాక్టీవ్)కార్పొరేటర్ గా 15 సంవత్సరాలు రాజకీయంగా సేవలందించా..జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ మీ కొలుకుల జగన్..మా తల్లిదండ్రులు కొలుకుల (బండి )సత్యనారాయణ కొలుకుల లక్ష్మి గార్లు నాకు జన్మనిస్తే.. జగద్గిరిగుట్ట డివిజన్ పురప్రజలు రాజకీయంగా నాకు పునర్జన్మని ఇచ్చారు. మీ ఆశీస్సులతోనే మూడు పర్యాయాలు హ్యాట్రిక్ కార్పొరేటర్ గా గెలిపించినందుకు పాదాభివందనాలు తెలియజేసుకుంటూ.. రాజకీయంగా విశిష్ట సేవలందించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను.శ్రీ వెంకటేశ్వర స్వామి,శివయ్య దీవెనలతో జగద్గిరిగుట్ట ప్రజల కుటుంబ సభ్యుడిగా మెదిలే గొప్ప భాగ్యం నాకు కలిగింది. రాజకీయంగా ఎన్నో సవాళ్లు, ఆటుపోట్ల ఎదుర్కొంటూ మన డివిజన్ ప్రజలే నా బలం..బలగం..అంటూ నేటి వరకు ముందుకు సాగాను.. భవిష్యత్తులో కూడా మీకు సేవలు చేయాలనే దృఢ సంకల్పంతో,మీ ఆదరాభిమానాలతో ముందుకు రావాలని అనుకుంటున్నాను..మరో మారు.. మీ ఆశీస్సులు కోరే..మీ సేవకుడు కొలుకుల జగన్..

## స్టాక్ మార్కెట్లలో రికవరీ 1961 పాయింట్లు
# వృద్ధితో సెన్సెక్స్ 24 వేలకు చేరువలో నిఫ్టీ




అదానీ గ్రూపుపై అమెరికాలోని న్యూయార్క్ కోర్టులో ప్రాసిక్యూటర్ల అభియోగాల నేపథ్యంలో గురువారం నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు శుక్రవారం పుంజుకున్నాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 1961.32 పాయింట్లు (2.54 శాతం) పుంజుకుని 79,117.11 పాయింట్లకు చేరుకున్నది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 555 పాయింట్లు (2.38 శాతం) లబ్ధితో 23,905 పాయింట్ల వద్ద స్థిర పడింది. దీంతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.7.2 లక్షల కోట్లు పెరిగి రూ.432.55 లక్షల కోట్లకు చేరుకున్నది. ఐసీఐసీఐ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్బీఐ, ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ లతోపాటు టీసీఎస్, భారతీ ఎయిర్ టెల్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు లాభాలతో ముగిశాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంకు, నిఫ్టీ రియాల్టీ ఇండెక్సులు దాదాపు మూడు శాతం పుంజుకున్నాయి. బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సర్వీసెస్, ఎఫ్ఎంసీజీ, ఐటీ, మెటల్, హెల్త్ కేర్, ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్సులు 1-2 శాతం మధ్య లాభ పడ్డాయి. ఈ నెల 16తో ముగిసిన వారానికి అమెరికాలో నిరుద్యోగిత 6,000 తగ్గి ఏడు నెలల కనిష్టానికి పడిపోయింది. అమెరికాలో హెల్తీ లేబర్ పరిస్థితులు భారత ఐటీ కంపెనీలకు లబ్ధి చేకూరుస్తాయి. అదానీ గ్రూపు షేర్లు ఆరు శాతం వరకూ తిరిగి పుంజుకున్నాయి. అంబుజా సిమెంట్ ఆరుశాతం, ఏసీసీ 4 శాతం, అదానీ ఎంటర్ ప్రైజెస్ 2.5 శాతం, ఇతర సంస్థలు 1-2 శాతం మధ్య పుంజుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో పరిస్థితులతోపాటు మహారాష్ట్రలో మహాయుతి కూటమి అధికారంలోకి వస్తుందన్న అంచనాలు ఇన్వెస్టర్లలో సెంటిమెంట్ బలోపేతం చేశాయి. ఇక ప్రభుత్వ రంగ బ్యాంకులు %-% ఎస్బీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్టాక్స్.. రికవరీకి దోహద పడ్డాయి.

## ఉద్యోగులకు షాక్ 500 మందిపై
# వేటుకు సిద్ధమైన ఓలా ఎలక్ట్రిక్



ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. పేలవమైన సేల్స్?, సర్వీసింగ్‌పై కస్టమర్ల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న తరుణంలో కొలువుల కోతకు సిద్ధమైంది. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 500 మందిపై వేటు వేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. లాభాల మార్జిన్, లాభదాయకతను మెరుగుపరచడం కోసం పునర్నిర్మాణంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అంతేకాకుండా కార్యకలాపాల సామర్థ్యాన్ని కూడా పెంచేందుకు చర్యలు అవసరమని కంపెనీ భావిస్తున్నట్టు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. కాగా, ప్రస్తుతం ఓలా ఎలక్ట్రిక్ పలు వివాదాలతో సతమతమవుతోన్న విషయం తెలిసిందే. సంస్థ కార్యకలాపాలు, సేవలపై వాహనదారుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వినియోగదారుల హక్కులు ఉల్లంఘన, తప్పుదోవ పట్టించే ప్రకటనలు, అన్యాయమైన వాణిజ్య పద్ధతులు అనుసరిస్తున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. ఈ విషయంపై సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ ఓలా ఎలక్ట్రిక్‌కు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసింది. అంతేకాదు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో కమెడియన్ కునాల్ క్రమా, భవీశ్ అగర్వాల్ మధ్య వివాదం కూడా నెలకొన్న విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో సంస్థ లేఆఫ్స్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# జియో, ఎయిర్‌టెల్‌లకు షాక్
## సెప్టెంబర్‌లో కోటి మంది మొబైల్ కస్టమర్లు గుడ్‌బై
## బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ పరిధిలోకి మరో 8.5 లక్షలు





ప్రైవేట్ టెలికం దిగ్గజాలకు వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. టారిఫ్‌లను పెంచిన నాటి నుంచి వరుసగా మొబైల్ సబ్‌స్క్రైబర్లను కోల్పోతున్న రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలకు సెప్టెంబర్ నెలలోనూ ఏకంగా కోటి మంది వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్లు కోల్పోయారు. ఇదే సమయంలో ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్‌కు మాత్రం 8.5 లక్షల మంది మొబైల్ యూజర్లు చేరారని టెలికం నియంత్రణ మండలి ట్రాయ్ తాజాగా వెల్లడించింది. సెప్టెంబర్ నెలలో రిలయన్స్ జియో 79.69 లక్షల మంది మొబైల్ సబ్‌స్క్రైబర్లను కోల్పోగా, భారతీ ఎయిర్‌టెల్ 14.34 లక్షల యూజర్లు, వొడాఫోన్ ఐడియా నెట్‌వర్క్ నుంచి 15.53 లక్షల మంది వెళ్లిపోయారు. సెప్టెంబర్ చివరి నాటికి జియో మొబైల్ సబ్‌స్క్రైబర్లు 46.37 కోట్లు, ఎయిర్‌టెల్‌కు 38.34 కోట్లు, వొడాఫోన్ ఐడియా 21.24 కోట్ల మంది ఉన్నారు. అలాగే ఇదే సమయంలో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ కింద 9.18 కోట్ల మంది ఉన్నారు. జూలై నెలలో మొబైల్ టారిఫ్ చార్జీలను 10-27 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రైవేట్ టెలికం దిగ్గజాలు ప్రకటించాయి. దీంతో మొబైల్ కస్టమర్లు బీఎస్ఎన్ఎల్ బాట పట్టారు.

## అదానీపై యూఎస్ కేసు ఎఫెక్ట్
## రూ.5.27 లక్షల కోట్లు మదుపర్ల సంపద ఆవిరి



అదానీ గ్రూప్ స్టాక్స్ పతనం ప్రభావంతో గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లలో మదుపర్లు రూ.5.27 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయారు. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 422.59 పాయింట్లు (0.54 శాతం) కోల్పోయి 77,155.79 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో బీఎస్ఈ సెన్సెక్స్ 775.65 పాయింట్లు నష్టపోయి 76,802.73 పాయింట్ల కనిష్టానికి చేరుకున్నది. ఫలితంగా బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.5,27,767.57 కోట్లు నష్టపోయి రూ.4,25,38,908.01 (5.04 లక్షల కోట్ల డాలర్లు) కోట్లకు పడిపోయింది. సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఆమోదించేందుకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అధికారులకు సుమారు రూ.2200 కోట్ల ముడుపులు ఇచ్చారని యూఎస్ న్యూయార్క్ కోర్టులో గౌతం అదానీపై కేసు నమోదు కావడంతో అదానీ పోర్ట్స్ షేర్ 13.53 శాతం నష్టపోయింది. అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ పోర్ట్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ భారీగా పతనం అయ్యాయి. వీటితోపాటు ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), ఐటీసీ, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్ సర్వ్ భారీగా నష్టపోయాయి. మరోవైపు పవర్ గ్రిడ్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, కోటక్ మహీంద్రా బ్యాంకు లాభ పడ్డాయి. ఇదిలా ఉంటే విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు మంగళవారం రూ.3,411.73 కోట్ల విలువైన షేర్లు విక్రయించడం కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలహీన పరిచింది. బీఎస్ఈ స్మాల్ క్యాప్ -100 0.67 శాతం, బీఎస్ఈ మిడ్ క్యాప్-100 0.37 శాతం నష్టపోయాయి. ఇక బీఎస్ఈ సర్వీసెస్ 4.14 శాతం, యుటిలిటీస్ 3.16 శాతం, కమొడిటీస్ 1.55 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ 1.45 శాతం, విద్యుత్ 1.34 శాతం, ఆటో 0.91 శాతం నష్టపోయాయి. మరోవైపు ఐటీ, రియాల్టీ, టెక్ ఇండెక్సులు లాభ పడ్డాయి. బీఎస్ఈలో 2,736 స్టాక్స్ నష్టపోగా, 1237 స్టాక్స్ లాభాలతో ముగిశాయి. మరో 92 స్టాక్స్ యధాతథంగా కొనసాగాయి.

# ఆల్‌టైమ్ కనిష్ఠానికి రుపీ



## మరో 8 పైసలు పతనం
## తొలిసారి 84.50 వద్దకు విలువ

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ మళ్లీ క్షీణించింది. గురువారం మునుపెన్నడూ లేనివిధంగా ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. మరో 8 పైసలు నష్టపోయి తొలిసారి 84.50 వద్దకు చేరింది. దేశీయ స్టాక్ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి, అంతర్జాతీయ మార్కెట్లలో పెరిగిన ముడి చమురు ధరలు, భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తకర పరిస్థితులు.. ఇలా అనేకాంశాలు ఫారెక్స్ మార్కెట్‌ను ప్రభావితం చేసినట్టు ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య తిరిగి ఉద్రిక్తతలు పెరుగుతుండటంతో అమెరికా డాలర్.. ఇన్వెస్టర్లకు సురక్షితంగా కనిపిస్తున్నదని చెప్తున్నారు. ఇక విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరులు (ఎఫ్‌పీఐ), ముఖ్యంగా ఎఫ్ఐఐ తమ పెట్టుబడులను భారతీయ మార్కెట్ల నుంచి వెనక్కి తీసుకుంటూనే ఉన్నారు. ఇది కూడా రూపాయిపై ఒత్తిడిని పెంచిందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కాగా, రూపాయి విలువ మరింతగా పడిపోతే దేశీయ ఆర్థిక వ్యవస్థపై ఆ ప్రభావం పెద్దగానే ఉంటుందన్న ఆందోళనలు ఇప్పుడు ఆర్థిక నిపుణుల నుంచి వ్యక్తమవుతున్నాయి. దిగుమతులు భారమై ద్రవ్యోల్బణాన్ని ఎగదోసే వీలుందని హెచ్చరిస్తున్నారు.

### బంగారం లాంగ్ జంప్

బంగారం ధర ఒక్కరోజే భారీగా పెరిగింది. దేశీయ మార్కెట్‌లో గురువారం తులం రూ.1,400 ఎగిసింది. దీంతో ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పసిడి విలువ మళ్లీ రూ.80,000 మార్కును సమీపిస్తూ రూ.79,300 పలికింది. ఆభరణాల అమ్మకందారులు, ఇతర వ్యాపారుల నుంచి పెరిగిన డిమాండే కారణమని అఖిల భారత సరఫా అసోసియేషన్ చెప్తున్నది. ఇక హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాములు రూ.77,950గా నమోదైంది. 22 క్యారెట్ రూ.71,450 వద్ద ఉన్నది. ఇదిలావుంటే వెండి ధర ఢిల్లీలో రూ.93,000గా ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్ విషయానికొస్తే.. ఔన్స్ గోల్డ్ 2,695.40 డాలర్లుగా నమోదైంది. సిల్వర్ 31.53 డాలర్లు పలికింది. దీపావళి సమయంలో దేశీయంగా బంగారం ధర తులం ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ.82,400 పలికిన విషయం తెలిసిందే. అయితే దేశ, విదేశీ పరిణామాల నడుమ రూ.5,500 మేర పడిపోయింది. ఇప్పుడు మళ్లీ పుంజుకుంటున్నది.

## అమ్మకాల ఒత్తిడిలోకి మదుపరులు
## ఒక్కరోజే గ్రూప్ విలువ రూ.2.20 లక్షల కోట్లు ఆవిరి
## లంచం, నేరారోపణలతో 23% వరకు నష్టపోయిన కంపెనీల షేర్లు

# మార్కెట్లకు అదానీ షాక్



సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి అదానీ గ్రూప్‌పై వచ్చిన దాదాపు రూ.2,240 కోట్ల (265 మిలియన్ డాలర్లు) లంచం ఆరోపణలు గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లను ఒక్కసారిగా కుదిపేశాయి. దీంతో అదానీ సంస్థల షేర్లన్నీ భీకర నష్టాలకు లోనయ్యాయి. ఫలితంగా ఈ ఒక్కరోజే రూ.2.20 లక్షల కోట్ల మదుపరుల సంపద ఆవిరైపోయింది. ఇది గత ఏడాది హిండెన్‌బర్గ్ రిపోర్ట్ కారణంగా గ్రూప్ సంస్థలకు వచ్చిన నష్టాల కంటే రెట్టింపునకుపైగా ఉండటం గమనార్హం. ఏడాది కనిష్ఠానికి..ఈ కేసులో అమెరికాలో గౌతమ్ అదానీపై అరెస్ట్ వారెంట్ జారీ కావడంతో మదుపరులు ఆయనకు చెందిన కంపెనీల నుంచి పెట్టుబడుల ఉపసంహరణకు దిగారు. దీంతో ఆయా కంపెనీల షేర్ల విలువ వేగంగా పడిపోయింది. ఇలా మొత్తం 10 సంస్థల మార్కెట్ విలువ రూ.2,19,878.35 కోట్లు కరిగిపోయింది. ఈ క్రమంలో గడిచిన కొన్ని వారాలుగా భారీగా పుంజుకున్న అదానీ గ్రూప్ షేర్లకు గురువారం పెద్ద దెబ్బే తగ్గిలినైట్టెంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ విలువ అత్యధికంగా 22 శాతానికిపైగా నష్టపోయింది.

### క్రెడిట్ రేటింగ్‌కు దెబ్బ

లంచాలకు సంబంధించి గౌతమ్ అదానీపై వచ్చిన నేరారోపణలు అదానీ గ్రూప్ క్రెడిట్ రేటింగ్‌ను ప్రభావితం చేస్తాయని క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ తెలిపింది. ఈ క్రమంలోనే ఇకపై అదానీ గ్రూప్ నిధుల సమీకరణకు వెళ్తే.. దాని సంస్థల ఆర్థిక స్థితిగతులను మదించేటప్పుడు ఆయా కంపెనీల్లోని పాలనాపరమైన అంశాలనూ తప్పకుండా లోతుగా పరిశీలిస్తామని గురువారం మూడీస్ స్పష్టం చేసింది. 'ముడుపులపై అదానీ గ్రూప్ చైర్మన్, ఇతర సీనియర్ అధికారులపై వచ్చిన నేరారోపణలు.. ఆ గ్రూప్ కంపెనీల రుణ పరపతిని దిగజారుస్తాయి' అని మూడీస్ రేటింగ్స్ పేర్కొన్నది.

### ఎల్ఐసీకి రూ.8,567 కోట్ల నష్టం

దేశీయ ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం ఎల్ఐసీకి గట్టి ఎదురుదెబ్బే తగిలింది. అదానీ గ్రూప్ సంస్థల్లో అత్యధికంగా పెట్టుబడులు పెట్టిన ఎల్ఐసీకి.. తాజా పరిణామాలతో ఏకంగా రూ.8,500 కోట్లకుపైగా నష్టం వాటిల్లింది మరి. ఏసీసీ లిమిటెడ్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్, అంబుజా సిమెంట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌లో 1.36 శాతం నుంచి 7.86 శాతం వరకు ఎల్ఐసీకి వాటాలున్నాయి. మంగళవారం స్టాక్ మార్కెట్ ముగిసే నాటికి రూ.54,861 కోట్లుగా ఉన్న అదానీ గ్రూప్ స్టాక్స్‌లో ఎల్ఐసీ పెట్టుబడులు.. గురువారం మార్కెట్ ముగిసే నాటికి రూ.46,294 కోట్లకు పరిమితమయ్యాయి.

### ఒత్తిడిలో ఫండ్స్

అదానీ గ్రూప్ సంస్థల్లో మ్యూచువల్ ఫండ్స్ కంపెనీలు రూ.43వేల కోట్లకుపైగా పెట్టుబడులను పెట్టాయి. దేశీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన 10 అదానీ గ్రూప్ సంస్థల్లో మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీకి చెందిన ఆస్తులు గత నెల అక్టోబర్ 31 నాటికి రూ.43,456 కోట్లుగా ఉన్నాయి. ఎన్‌డీటీవీ మినహా మిగతా అన్ని అదానీ సంస్థల్లో మ్యూచువల్ ఫండ్ కంపెనీలు ఇన్వెస్ట్ చేశాయి. దీంతో ప్రస్తుతం ఈ పెట్టుబడులన్నీ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.

### తప్పించుకోలేదు..

గౌతమ్ అదానీ, మరికొందరిపై వచ్చిన నేరారోపణలు తీవ్రమైనవేనని, వీటివల్ల అదానీ గ్రూప్‌నకు ఆర్థికంగా, పరపతిపరంగా ఇబ్బందులు తప్పకపోవచ్చని న్యాయ నిపుణులు చెప్తున్నారు. ఈ వ్యవహారంలో సెటిల్మెంట్‌కు అవకాశాలున్నా.. అమెరికా కోర్టులోనే అదానీ గ్రూప్ పోరాడాల్సి ఉంటుందని అంటున్నారు. ఈ క్రమంలోనే గత ఏడాది హిండెన్‌బర్గ్ కేసులో భారతీయ కోర్టుల నుంచి వచ్చిన ఉపశమనం మాదిరే అమెరికా కోర్టుల నుంచీ వస్తుందనుకోవద్దని, అక్కడి చట్టాలు చాలాచాలా కఠినంగా ఉంటాయని పేర్కొంటున్నారు. లంచాల ఆరోపణల నుంచి తప్పించుకున్నా.. క్రిమినల్ ఆరోపణల నుంచి బయటపడటం అంత ఈజీ కాదని తెలియజేస్తున్నారు. ఇదిలావుంటే ఈ కేసులో అవసరమైన అన్ని న్యాయపరమైన చర్యలు, సహాయం తీసుకుంటామని, ఇవన్నీ నిరాధార ఆరోపణలేనని అదానీ గ్రూప్ అధికార ప్రతినిధి ఒకరు అన్నారు.

# లాభాల బాటలో యాపిల్
# ఇండియా నికర లాభం ఎన్ని కోట్లంటే



ప్రపంచవ్యాప్తంగా యాపిల్ ఐ ఫోన్లకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. ముఖ్యంగా భారతదేశంలోని ఎగువ మధ్యతరగతి యువత యాపిల్ ఫోన్లను వాడడానికి ఇష్టపడుతూ ఉంటారు. అలాగే భారత ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా యాపిల్ ఫోన్లను భారతదేశంలోనే రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలో 2024 ఆర్థిక సంవత్సరంలో యాపిల్ ఇండియా కళ్లు చెదిరే లాభాలను ఆర్జించింది. యాపిల్ ఇండియా లాభాల తాజా నివేదికల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. యాపిల్ ఇండియా మార్చి 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ.67,121.6 కోట్ల ఆదాయాన్ని నివేదించింది . ఐఫోన్ అమ్మకాలు పెరిగినందు వల్ల అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే 36 శాతం పెరిగింది. 2023 ఆర్థిక సంవత్సరంలో వార్షిక లాభం రూ.2,229 కోట్ల నుంచి 2024 ఆర్థిక సంవత్సరానికి రూ.2,745 కోట్లకు పెరిగింది. టోఫ్లర్ షేర్ చేసిన కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం ఈ విషయం స్పష్టం అయ్యింది. తాజా జూలై-సెప్టెంబర్ త్రైమాసికంతో సహా యాపిల్ ఐఫోన్ అమ్మకాలను పరిగణలోకి తీసుకుంటే ఈ విషయం తెలుస్తుందని నిపుణులు చెబుతున్నారు. 2023 ఆర్థిక సంవత్సరంలో యాపిల్ ఆదాయం భారీగా 47.8 శాతం పెరిగి రూ.49,321 కోట్లకు చేరుకుంది. యాపిల్ 2025 ఆర్థిక సంవత్సరంలో ఐఫోన్‌లు, మ్యాక్, ఐ ప్యాడ్, వేరబుల్స్‌తో పాటు ఇతర సేవలతో యాపిల్ ఇండియా దాదాపు 11 బిలియన్ల డాలర్ల విక్రయాలను ఆర్జించే అవకాశం ఉందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అయితే రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌కి సమర్పించిన వివరాల ప్రకారం యాపిల్ ఇండియాకు సంబంధించిన ఆదాయాలు ఇప్పటికీ సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ కంటే తక్కువగా ఉన్నాయి. సామ్‌సంగ్ 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.1.03 ట్రిలియన్ల అమ్మకాలను సాధించింది. అంతకు ముందు సంవత్సరంలో రూ.98,924 కోట్లుగా ఉంది. సామ్‌సంగ్ 2024 ఆర్థిక సంవత్సరంలో సామ్‌సంగ్ లాభం రూ.8,188 కోట్లుగా ఉంటే అంతకు ముందు సంవత్సరంలో ? 3,452 కోట్ల నుంచి రెట్టింపు అయింది. ఐఫోన్ అమ్మకాలతో పాటుగా యాపిల్ సంస్థ పీసీ డీల్స్‌లో కూడా పెరుగుదలను చూస్తోంది. పెద్ద ఇన్ఫోటైన్‌మెంట్ డిస్‌ప్లేల ఆవశ్యకత ఆధారంగా ఐప్యాడ్‌ల పెరుగుదలను చూస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో యాపిల్ బాగా రాణిస్తోందని నిపుణులు చెబుతున్నారు. ఐఫోన్ షిప్‌మెంట్‌లు గత కొన్ని సంవత్సరాలుగా మంచి వృద్ధిని నమోదు చేశాయి. 2023లో 9.7 మిలియన్లకు చేరుకుంది. 2024లో 12 మిలియన్లకు పైగా చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు.

## టాప్‌గేర్‌లో ద్విచక్ర వాహనాల విక్రయాలు
# మార్కెట్‌కు బూస్ట్ ఇచ్చిన పండగల సీజన్



దేశంలో ద్విచక్ర వాహనాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. నేటి కాలంలో బైక్ ప్రతి ఒక్కరికీ కనీస అవసరంగా మారింది. విద్యార్థులు, మహిళలు, పెద్దలు తమ అవసరాలకు తగినట్టుగా వీటిని కొనుగోలు చేస్తున్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో ద్విచక్ర వాహనాల రిటైల్ అమ్మకాలు 11 నుంచి 14 శాతం వృద్ధిని సాధించాయి. ముఖ్యంగా పండగల సీజన్ లో చాలామంది మోటారు సైకిళ్లను కొనుగోలు చేశారు. పండగ సమయంలో వాహనాలు కొనుగోలు చేయడం మంచిదనే సెంటిమెంట్ తో పాటు వివిధ కంపెనీలు అందించిన ఆఫర్లు, తగ్గింపులు దీనికి కారణంగా మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. మన దేశంలో అక్టోబర్ 3 నుంచి నవంబర్ 13 వరకూ పండగల సీజన్ నడిచింది. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలన ప్రజలు పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. దీంతో దాదాపు 14 శాతం వృద్ధి నమోదైంది. వాహనాల విక్రయాలు భారీగా పెరగడానికి ప్రధాన కారణం పండగలు. మన దేశంలో పండగలకు చాలా ప్రత్యేకత ఉంటుంది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులను ఇంటికి ఆహ్వానించి ఘనంగా జరుపుకొంటాం. అదే సమయంలో కొత్త వస్తువులను కొనుగోలు చేయడం మన సంప్రదాయం. దాని వల్ల మంచి జరుగుతుందని, పండగ సంతోషం గుర్తుండిపోతుందని నమ్ముతారు. ద్విచక్ర వాహనం అనేది నేడు కనీస అవసరంగా మారింది. ఇది లేకపోతే రోజు వారీ పనులు ముందుకు సాగడం లేదు. నేటి ఉరుకులు, పరుగుల జీవితంలో వేగంగా పనులు చేసుకోవడం చాలా అవసరం. దీంతో ప్రతి ఒక్కరూ వీటి కొనుగోలుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పండగ సీజన్ లో పాసింజర్ ద్విచక్ర వాహనాల రిటైల్ అమ్మకాలు 6 శాతం పెరిగాయి. మొత్తం 6.5 లక్షల యూనిట్ల విక్రయాలు జరిగాయి. అయితే పండగ సీజన్ లో రిటైల్ అమ్మకాలు బాగున్నప్పటికీ అధిక ఇన్వెంటరీ స్థాయితో పరిశ్రమ టోకు వాల్యూమ్ వృద్ధిని తగ్గించింది. ఇటీవల ముగిసిన పండగల సీజన్ ఆటోమోటివ్ పరిశ్రమకు ఉల్లాసాన్నిచ్చింది. చాలా విభాగాలలో వాహనాల విక్రయాలు జోరుగా సాగాయి. వాణిజ్య వాహనాలను మినహాయించి మిగిలినవి బలమైన పురోగతి సాధించాయి. గతేడాది అక్టోబర్ నెలలో 18.96 లక్షల యూనిట్లు అమ్ముడు కాగా.. ఈ సారి14.20 శాతం పెరిగాయి. మొత్తం 21.64 లక్షల యూనిట్లను వివిధ కంపెనీలు విక్రయించాయి. కార్లు, ఎస్ యూవీలతో పాటు ద్విచక్ర వాహనాల విక్రయాలు అత్యధిక స్థాయికి వెళ్లాయి. సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ (ఎస్ఐఏఎం) నివేదిక ప్రకారం.. ఒక్క అక్టోబర్ నెలలోనే 3.93 లక్షల వాహనాలు అమ్ముడయ్యాయి. ద్విచక్ర వాహనాల పరిశ్రమకు పండగ సీజన్ కలిసి రావడంతో తయారీ దారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా దేశంలో ద్విచక్ర వాహనాలకు పెరుగుతున్న డిమాండ్ ను ఈ అమ్మకాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.